# Sai Chalisa





# శ్రీ షిరిడీ సాయి బాబా చాలీసా

షిరిడీవాస సాయిప్రభో జగతికి మూలం నీవే ప్రభో
దత్త దిగంబర అవతారం నీలో సృష్టి వ్యవహారం
త్రిమూర్తి రూపా ఓ సాయీ కరుణించి కాపాడోయి
దర్శన మియ్యగరావయ్య ముక్తికి మార్గం చూపుమయా || 1 ||

*(షిరిడీవాస సాయిప్రభో జగతికి మూలం నీవే ప్రభో*
*దత్త దిగంబర అవతారం నీలో సృష్టి వ్యవహారం)*

కఫిని వస్త్రము ధరియించి భుజముకు జోలీ తగిలించి
నింబ వృక్షపు ఛాయలో ఫకీరు వేషపుధారణలో
కలియుగమందున వెలసితివి త్యాగం సహనం నేర్పితివి
షిరిడీ గ్రామం నీ వాసం భక్తుల మదిలో నీ రూపం || 2 ||

*(షిరిడీవాస సాయిప్రభో జగతికి మూలం నీవే ప్రభో*
*దత్త దిగంబర అవతారం నీలో సృష్టి వ్యవహారం)*

చాంద్ పాటిల్ ను కలుసుకుని ఆతని బాధలు తెలుసుకుని
గుర్రము జాడ తెలిపితివి పాటిల్ బాధను తీర్చితివి
వెలిగించావు జ్యోతులను నీవుపయోగించి జలములను
అచ్చెరువొందెను ఆ గ్రామం చూసి వింతైన ఆ దృశ్యం || 3 ||

*(షిరిడీవాస సాయిప్రభో జగతికి మూలం నీవే ప్రభో*
*దత్త దిగంబర అవతారం నీలో సృష్టి వ్యవహారం)*

బాయిజా చేసెను నీ సేవ ప్రతిఫలమిచ్చావో దేవా
నీ ఆయువును బదులిచ్చి తాత్యాను నీవు బ్రతికించి
పశుపక్షులను ప్రేమించి ప్రేమతో వాటిని లాలించి
జీవులపైన మమకారం చిత్రమయా నీ వ్యవహారం || 4 ||



# శ్రీ షిరిడీ సాయి బాబా చాలీసా

*(షిరిడీవాస సాయిప్రభో జగతికి మూలం నీవే ప్రభో*
*దత్త దిగంబర అవతారం నీలో సృష్టి వ్యవహారం)*

నీ ద్వారములో నిలిచితిని నిన్నే నిత్యము కొలిచితిని
అభయమునిచ్చి బ్రోవుమయా ఓ షిరిడీశా దయామయా
ధన్యము ద్వారక ఓ మాయీ నీలో నిలిచెను శ్రీసాయి
నీ ధుని మంటల వేడిమికి పాపము పోవును తాకిడికి || 5 ||

*(షిరిడీవాస సాయిప్రభో జగతికి మూలం నీవే ప్రభో*
*దత్త దిగంబర అవతారం నీలో సృష్టి వ్యవహారం)*

ప్రళయ కాలము ఆపితివి భక్తులను నీవు బ్రోచితివి
చేసి మహామ్మారీ నాశం కాపాడి షిరిడీ గ్రామం
అగ్ని హోత్రి శాస్త్రికి లీలా మహాత్మ్యం చూపించి
శ్యామాను బ్రతికించితివి పాము విషము తొలిగించి || 6 ||

*(షిరిడీవాస సాయిప్రభో జగతికి మూలం నీవే ప్రభో*
*దత్త దిగంబర అవతారం నీలో సృష్టి వ్యవహారం)*

భక్త భీమాజీకి క్షయరోగం నశియించే ఆతని సహనం
ఊదీ వైద్యం చేసావు వ్యాధిని మాయం చేసావు
కాకాజీకి ఓ సాయి విఠల దర్శన మిచ్చితివి
దామూకిచ్చి సంతానం కలిగించితివి సంతోషం || 7 ||

*(షిరిడీవాస సాయిప్రభో జగతికి మూలం నీవే ప్రభో*
*దత్త దిగంబర అవతారం నీలో సృష్టి వ్యవహారం)*



# శ్రీ షిరిడీ సాయి బాబా చాలీసా

కరుణాసింధూ కరుణించు మాపై కరుణ కురిపించు
సర్వం నీకే అర్పితము పెంచుము భక్తి భావమును
ముస్లిం అనుకొని నిను మేఘా తెలుసుకుని ఆతని బాధ
దాల్చి శివశంకర రూపం ఇచ్చావయ్యా దర్శనము || 8 ||

*(షిరిడీవాస సాయిప్రభో జగతికి మూలం నీవే ప్రభో*
*దత్త దిగంబర అవతారం నీలో సృష్టి వ్యవహారం)*

డాక్టరుకు నీవు రామునిగా బల్వంతకు శ్రీదత్తునిగా
నిమోనుకరకు మారుతిగా చిదంబరకు శ్రీగణపతిగా
మార్తాండకు ఖండోబాగా గణూకు సత్యదేవునిగా
నరసింహస్వామిగా జోషికి దర్శనము నిచ్చిన శ్రీసాయి || 9 ||

*(షిరిడీవాస సాయిప్రభో జగతికి మూలం నీవే ప్రభో*
*దత్త దిగంబర అవతారం నీలో సృష్టి వ్యవహారం)*

రేయి పగలు నీ ధ్యానం నిత్యం నీ లీలా పఠనం
భక్తితో చేయండి ధ్యానం లభించును ముక్తికి మార్గం
పదకొండు నీ వచనాలు బాబా మాకవి వేదాలు
శరణని వచ్చిన భక్తులను కరుణించి నీవు బ్రోచితివి || 10 ||

*(షిరిడీవాస సాయిప్రభో జగతికి మూలం నీవే ప్రభో*
*దత్త దిగంబర అవతారం నీలో సృష్టి వ్యవహారం)*

అందరిలోన నీ రూపం నీ మహిమ అతి శక్తిమయం
ఓ సాయి మేము మూఢులము ఒసగుమయా మాకు జ్ఞానమును
సృష్టికి నీవేనయ మూలం సాయి మేము సేవకులం
సాయి నామము తలచెదము నిత్యము సాయిని కొలిచెదము || 11 ||

*(షిరిడీవాస సాయిప్రభో జగతికి మూలం నీవే ప్రభో*
*దత్త దిగంబర అవతారం నీలో సృష్టి వ్యవహారం)*



# శ్రీ షిరిడీ సాయి బాబా చాలీసా

భక్తి భావన తెలుసుకొని సాయిని మదిలో నిలుపుకొని
చిత్తముతో సాయీ ధ్యానం చేయండి ప్రతినిత్యం
బాబా కాల్చిన ధుని ఊది నివారించును అది వ్యాధి
సమాధి నుండి శ్రీసాయి భక్తులను కాపాడేనోయి || 12 ||

***(షిరిడీవాస సాయిప్రభో జగతికి మూలం నీవే ప్రభో***
***దత్త దిగంబర అవతారం నీలో సృష్టి వ్యవహారం)***

మన ప్రశ్నలకు జవాబులు తెలుపును సాయి చరితములు
వినండి లేక చదవండి సాయి సత్యము చూడండి
సత్సంగమును చేయండి సాయి స్వప్నము పొందండి
భేద భావమును మానండి సాయి మన సద్గురువండి || 13 ||

***(షిరిడీవాస సాయిప్రభో జగతికి మూలం నీవే ప్రభో***
***దత్త దిగంబర అవతారం నీలో సృష్టి వ్యవహారం)***

వందనమయ్యా పరమేశా ఆపద్బాంధవ సాయీశా
మా పాపములూ కడతేర్చు మా మది కోరిక నెరవేర్చు
కరుణామూర్తి ఓ సాయి కరుణతో మము దరిచేర్చోయీ
మా మనసే నీ మందిరము మా పలుకులే నీకు నైవేద్యం || 14 ||

***(షిరిడీవాస సాయిప్రభో జగతికి మూలం నీవే ప్రభో***
***దత్త దిగంబర అవతారం నీలో సృష్టి వ్యవహారం)***

అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకా
రాజాధిరాజ యోగిరాజ పరబ్రహ్మా
శ్రీ సచ్చిదానంద సద్గురు సాయినాథ్ మహరాజ్ కీ జై |